పాలకుర్తి వాణి
మన పల్లె.. మన ముచ్చట్లు

WANTED విలేకరులు కావలెను
పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..
9866366702, 9963261745

సంపుటి : 01 | సంచిక : 312 | వరంగల్ | మంగళవారం, 22 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02

# 17వ వసంతంలోకి యంగ్ స్టార్స్ యూత్

- వావిలాలలో మట్టి వినాయక నవరాత్రి ఉత్సవాలు
- ఖైరతాబాద్ గణేష్ ఎంత ఫెమాసో.. వావిలాల లడ్డు క్రేజ్



మహబూబాబాద్, పాలకుర్తి వాణి: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం వావిలాలలో 2009లో బైరి రంజిత్ కుమార్, మద్దెల రాజేష్‌ల ఆలోచనతో యూత్ అసోసియేషన్ ప్రారంభమై నేటితో 17వ వసంతం పూర్తయింది. 15 ఏళ్ల పాటు పునాదులు బలపరిచిన స్థాపకుల సేవలు స్ఫూర్తిదాయకమని ప్రస్తుత అధ్యక్షుడు నాళ్శం రఘుపతి, ఉపాధ్యక్షుడు మారగాని అశోక్ ఆకాంక్షించారు. గ్రామ యువతను ఒకే వేదిక పైకి తీసుకువచ్చి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో తనదైన ముద్ర వేసుకుంది వావిలాల యంగ్ స్టార్స్ యూత్ అసోసియేషన్. యువత అంటే కేవలం వినోదం కాదని, గ్రామానికి అండగా నిలిచి, ప్రజలకు అవసరమైన సమయంలో ముందుండి సేవ చేయవచ్చని నిరూపిస్తూ తన ప్రస్థానాన్ని కొనసాగిస్తోంది.



యంగ్ స్టార్స్ యూత్ పూర్వ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్

## 2009లో మొదలై..

## నేడు ఒక శక్తిగా..

2009 సంవత్సరంలో బైరి రంజిత్ కుమార్, మద్దెల రాజేష్ గ్రామ యువతను ఒకే తాటిపైకి తీసుకురావాలనే ఆలోచనతో యంగ్ స్టార్స్ యూత్ ని స్థాపించారు. అప్పట్లో కొద్దిమంది యువకులతో ప్రారంభమైన ఈ సంస్థ, కాలక్రమేణా గ్రామంలోని అనేక మంది యువతను కలుపుకుంటూ బలమైన యువజన వేదికగా ఎదిగింది. 15 సంవత్సరాల పాటు బైరి రంజిత్ కుమార్, మద్దెల రాజేష్‌లు సంస్థకు బలమైన పునాదులు వేశారు. వారి నాయకత్వంలో యువతను సమన్వయం చేస్తూ, ప్రతి కార్యక్రమాన్ని ఒక కుటుంబ కార్యక్రమంలా నిర్వహిస్తూ యూత్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారు.

## స్థాపకుల సేవలు..

## నేటి యూత్‌కు బలమైన పునాది

యంగ్ స్టార్స్ యూత్ ఈ స్థాయికి చేరుకోవడంలో స్థాపకులైన బైరి రంజిత్ కుమార్, మద్దెల రాజేష్‌ల పాత్ర ఎంతో కీలకం అని ప్రస్తుత సభ్యులు పేర్కొంటున్నారు. యువత అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లడం, చిన్నా పెద్దా అనే తేడా లేకుండా అందరినీ గౌరవించడం, గ్రామ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం, ప్రతి కార్యక్రమాన్ని క్రమశిక్షణతో నిర్వహించడం వంటి విలువలను వారు యూత్‌లో పెంపొందించారు.

## 15 ఏళ్ల విజయవంతమైన ప్రస్థానం

2009లో ప్రారంభమైన యంగ్ స్టార్స్ యూత్ 17 సంవత్సరాల పాటు విజయవంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామ యువతలో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఈ కాలంలో ఎన్నో వినాయక నవరాత్రి ఉత్సవాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సామాజిక కార్యక్రమాలు, గ్రామానికి సంబంధించిన వివిధ కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యమైంది. “ఒక్కరి కోసం అందరం.. అందరి కోసం ఒక్కరం” అనే భావనతో యువత ముందుకు సాగుతూ, గ్రామంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా తమ వంతు సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండేలా సంస్థను తీర్చిదిద్దడంలో స్థాపకుల పాత్ర ప్రత్యేకంగా నిలిచింది.

## ఇప్పుడు రఘుపతి, అశోక్ నాయకత్వంలో..



స్థాపకులు వేసిన బలమైన పునాదులను కొనసాగిస్తూ ప్రస్తుతం యంగ్ స్టార్స్ యూత్ అధ్యక్షులుగా నాళ్శం రఘుపతి, ఉపాధ్యక్షులుగా మారగాని అశోక్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

### పండుగలకే పరిమితం కాకుండా...

యంగ్ స్టార్స్ యూత్ కార్యకలాపాలు కేవలం పండుగల నిర్వహణకే పరిమితం కావడం లేదు. గ్రామంలో ఎవరికి కష్టం వచ్చినా, ఏ కుటుంబానికి అవసరం ఏర్పడినా, సామాజికంగా ఏ కార్యక్రమం జరిగినా తమ వంతు సహకారం అందించేందుకు యువత ముందుకు వస్తోంది. బైరి రంజిత్ కుమార్, మద్దెల రాజేష్‌లు 2009లో వెలిగించిన యంగ్ స్టార్స్ యూత్ దీపం, నేడు ఎంతోమంది యువత చేతుల్లో మరింత ప్రకాశిస్తోంది. వారు ప్రారంభించిన ఐక్యతా స్ఫూర్తిని ప్రస్తుత అధ్యక్షుడు నాళ్శం రఘుపతి, ఉపాధ్యక్షుడు మారగాని అశోక్ ఆధ్వర్యంలో యువత మరింత ముందుకు తీసుకెళ్తోంది.









పాలకుర్తి, ధర్దేపల్లి వినాయక మండపాలో కొనసాగుతున్న మహా అన్నదానాలు



తిరుమలగిరిలో దాత కూటికంటి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో 500 మందికి మహా అన్నదానం



# కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** స్వర్గీయ శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పాలకుర్తి లోని రాజీవ్ చౌరస్తాలో నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపన కమిటీ, పట్టణ పద్మశాలి సంఘ నాయకులు ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు. బాపూజీ సేవలను స్మరించుకున్నారు. కమిటీ అధ్యక్షులు డాక్టర్ మేడారపు సుధాకర్, పాలకుర్తి అధ్యక్షులు చిలుకమారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. బాపూజీ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడని అన్నారు. చిదురాల ఎల్లయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# 23 న జిల్లా స్థాయి అస్మిత రగ్బీ ఉమెన్స్ లీగ్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** ఈ నెల 23వ తేదీన జనగామ జిల్లా స్థాయి అస్మిత రగ్బీ ఉమెన్స్ లీగ్‌ను పాలకుర్తి మండలంలో చెన్నూరు గ్రామం జడ్పీహెచ్ఎస్ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా రగ్బీ అసోసియేషన్ అధ్యక్షులు దొంతమల్ల గణేష్ తెలిపారు. ప్రధాన కార్యదర్శి బాలబోయిన సందీప్, జాయింట్ సెక్రటరీ జోడు సంతోష్, ట్రెజరర్ బాలబోయిన నరేష్, ఈసీ మెంబర్లు జోగు వెంకన్న, నోముల శ్రీకాంత్, బెల్లకొండ సాయి, మొగులగాని నరేష్, అర్కల సతీష్ తదితరులు పాల్గొని క్రీడా ప్రాంగణాన్ని పర్యవేక్షించారు. అస్మిత రగ్బీ ఉమెన్స్ లీగ్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు.




పాలకుర్తిలో విఘ్నేశ్వర కమిటీ ఆధ్వర్యంలో మహా పూజ, పాల్గొన్న ఉషా దయాకర్ రావు, ఎర్రబెల్లి వినయ్ రావు

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341